

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# వార్త


## కత్తులు, రాడ్లతో దాడులు...ఇద్దరికి తీవ్ర గాయాలు





**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలిలో మళ్లీ కత్తులు, రాడ్లతో దాడులు జరిగాయి. ఈ దాడులలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. కావలి పట్టణ జిల్లా పరిషత్ క్రీడా మైదానం వద్ద దాదాపు 20 మంది యువకులు కత్తులతో, రాడ్లతో దాడులు చేసినట్లు బాధితులు కావలి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. స్థానిక విష్ణాలయం వీధి ప్రాంతంలో నివసిస్తున్న సంతోష్‌బాబు, సుదర్శనం సాయిచరణ్‌ల మీదకు కావలి పాతవూరుకు చెందిన సమాది చైతన్య, ఆయనకు సంబంధించిన మరో 19 మంది కత్తులు, రాడ్లతో దాడులు చేశారు. వీరి మధ్య పాతవైరం వున్నట్లు పోలీసులు తెలిపారు. అందులో భాగంగా ఈ సంఘటన మరలా జరిగింది. ఈ దాడిలో గాయపడ్డ సంతోష్‌బాబు, సుదర్శనం సాయిచరణ్‌లు తీవ్ర గాయాలపాలై కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడిన వారు పరారులో వున్నట్లు పోలీసులు తెలిపారు. కత్తులు, రాడ్ల దాడుల సంస్కృతితో కావలి త్రిశంకుస్వర్గంలో కొట్టుమిట్టాడుతోంది. ప్రజలు భయకంపితులవుతున్నారు. రౌడీల్ని,సంఘవిద్రోహ శక్తుల్ని అణిచివేయడంలో పోలీసులు ఘోరంగా వైఫల్యం చెందారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దాడిలో అధికార పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తుల హస్తం వున్నట్లుగా బాధితులు ఫిర్యాదు చేయడం చెప్పుకోదగ్గ విషయం.

## కత్తులు, రాడ్లతో దాడి చేసిన 12 మందిపై ఎస్సీ,ఎస్టీ కేసు

**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ జిల్లా పరిషత్ క్రీడా మైదానం వద్ద సోమవారం రాత్రి కత్తులతో, రాడ్లతో దాడి చేసిన 12 మంది, మరికొంతమందిపై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేసినట్లు టౌన్ సిఐ శ్రీనివాసులు తెలిపారు. పాతవూరుకు చెందిన సమాది చైతన్య, ఆయన స్నేహితుల దాడులలో సంతోష్‌బాబు, సుదర్శన సాయిచరణ్‌లు తీవ్రంగా గాయపడ్డారన్నారు. వీరందరిని అరెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు.

## కామాక్షితాయికి బంగారు ఆభరణం బహుకరణ



**బుచ్చి డిసెంబర్ 26 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో కామాక్షితాయికి బంగోలుకి చెందిన వి .ప్రమోద్‌కుమార్, సునీత దంపతులు 17 గ్రాములు ఆభరణం బహుకరించారు. ఈ సందర్భంగా దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవస్దానం కార్యనిర్వహణాధికారి విరుపార్ఝుల గిరికృష్ణ వారి గోత్రనామాలతో ప్రత్యేకంగా పూజు లు చేసి వారికి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

## గ్రామీణస్థాయిలో క్రీడానైపుణ్యాన్ని పెంచేందుకే ఆడుదాం ఆంధ్రా

**నెల్లూరు, డిసెంబరు26 ప్రభాతవార్త-విద్య** గ్రామీణస్థాయిలో క్రీడాకారుల్లో క్రీడానైనుణ్యాలను పెంపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం జరిగిందని రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేరొ క్న్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఆడుదాం ఆంధ్రా ప్రారంబోత్స వంలో మంత్రి కాకాణి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ పి. స్రవంతిలు ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. మంత్రి కాకాణి జ్యోతి ప్రజ్వల గావించారు. అనంతరం క్రీడా జ్యోతిని వెలిగించి బెల్యూన్‌లను గాలిలోకి వదిలి లాంచనంగా క్రీడోత్స వాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడాకారులకు నేడు పండుగరోజన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు, క్రీడలను ప్రోత్స హించేందుకు ఆడుదాం ఆం ధ్రాకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి నేడు ప్రారంబ్సోత్స వం చేయటం సంతోషంగా



ఉందన్నారు. రా ష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమాలతోపాటూ క్రీడలను కూడా ప్రోత్స హించటం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయంతో లక్షలాదిమంది క్రీడాకారులకు వారిలోని నైపుణ్యాన్ని ప్రదర్శించే వీలు కలుగుతుందన్నారు. గ్రామీణస్దాయిలో క్రీడాకారులను ప్రోత్స హిస్తేనే జిల్లా,రాష్ట్ర,జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. మెక్కుబడిగా కాకుండా క్రీడాకారుల్లో నిజమైన క్రీడాస్ఫూర్తిని వెలిగించే విధంగా సచివాలయ సిబ్బంది నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిదాగా అందరూ ఇందులో బాగస్వాములు అయ్యారన్నారు.

రాష్టంలో ప్రారంభమైన ఈ క్రీడా పండుగ దేశంలోని మరిన్ని రాష్ట్రాలను ఆదర్శం కానుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ పోటీల వియవంతానికి కావాల్సి న అన్నీ ఏర్పాట్లుచేయటం జరిగిందన్నారు. జెడ్పీ చైర్‌పర్స న ఆనం అరుణమ్మ మాట్లాడుతు విద్యార్ధులకు కేవలం చదువులకే పరమితం కాకూడదని, క్రీడల్లోనూ రాణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత ్వం ఈ కార్యక్రమాన్ని ఏంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ దీనిని విజయవంతం చేయ్యాలని కోరారు. ఎంపీ ఆదాల ప్రబాకర్‌రెడ్డి మాట్లాడుతు గ్రామీణప్రాంతంలో ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి ,వారిని ప్రోత్స హించేందుకే కార్యక్రమం ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అనంతరం ముఖ్యఅతిధులు క్రీడాకారులకు కిట్లను పంపిణీ చేశారు. తోలుత మంత్రి కాకాణి క్రీడాకారులనుండి క్రీడావందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ కమిషనర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ కూర్మానాద్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మార్కెటింగ్ కమిటి చైర్మన్ కోటేశ్వరరెడ్డి, జిల్లా క్రీడాదికారి ఆర్‌కె. యతిరాజ్, కోచ్‌లు తులసీ, మహేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## జనవరి3న మహిళా ఉపాధ్యాయ దినత్సోవంగా జరపాలి



**నెల్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త-విద్య** జనరవి 3వ తేదీన ప్రతీఏటా మహిళా ఉపాధ్యాయ దినత్సో వంగా ప్రకటించి, జిల్లా విద్యాశాఖ అధికారులు అదికారికంగా జరపాలని బిటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శులు మూస ప్రసాద్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారిని గంగా భవానికి ఆమే కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏటా జనవరి 3ను మహిళా ఉపాధ్యాయ దినత్సో వంగా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకలు పల్లం వేణుగోపాల్‌రెడ్డి, పి. ఆదినారాయణ, ఊట్ల రఘు, జిల్లా నాయకలు పి. చిన్నయ్య, మణిసుబ్బు, రియాజ్, జి. శ్రీనివాసులు, వెంకట్రావు, మహిళా సభ్యులు భాగ్యమ్మ, నాయకులు బాబు, శంకయ్య, ఎజ్రా, మస్తాన్,రవి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల డిమాండ్ ప్రభుత్వం పరిష్కరించాలి:**

ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వం తక్షణం పరిష్కరించి వారిచే సమ్మెను విరమింపచేయ్యాలని బిటిపి నాయకులు డిమాండ్‌చేశారు. ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు బిటిపి నాయకలు మద్దతు మంగళవారం మద్దతు ప్రకటించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఎస్‌ఎస్‌ఏ ఉద్యోగుల డిమాండ్స్ ను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలని వారు కోరారు.

## అల్లూరు పోలేరమ్మ ఉత్సవ చాటింపు

**అల్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త** అల్లూరు గ్రామదేవతైన శ్రీ పోలేరమ్మ ఉత్స వ రెండో చాటింపు కార్యక్రమాన్ని మంగళవారం అల్లూరు ఊరు ఉత్స వ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అదే విధంగా అల్లూరుపేట ఉత్స వ కమిటీ సభ్యులు మన్నెమాల సుకుమార్‌రెడ్డి, పెద్దగొల్ల, పెద్ద మాదిగ, పెద్ద కాపుల ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి మొదటి చాటింపు నిర్వహించారు. గ్రామదేవతైన పోలేరమ్మకు అల్లూరు ఊరు ఉత్స వ కమిటీ సభ్యులు విష్ణువర్దన్‌రెడ్డి, అల్లూరుపేట ఉత్స వ కమిటీ సభ్యులు సుకుమార్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ అల్లూరులోని పోలేరమ్మ భక్తులు, ఉత్స వ కమిటీ సభ్యులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, శాసనసభ్యులు ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కాటంరెడ్డి విష్ణువర్దన్‌రెడ్డి, బీద రవిచంద్ర, మేడా రామకృష్ణారెడ్డి, అల్లూరులో పుట్టి పెరిగి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాలలో స్థిరపడిన భక్తుల సహకారంతో అల్లూరు గ్రామదేవత పోలేరమ్మ ఉత్స వాన్ని వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఇవో చిట్టిబాబు, అనంతరాజు బాలకృష్ణరాజు, ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, ఏటూరు దయాకర్‌రెడ్డి, గోళ్ళ బాలాజీ, ఊటు గోవిందరెడ్డి, బిరదవోలు మల్లికార్జునరెడ్డి, మేడా వెంకటేశ్వర్లరెడ్డి, మేడా నిరంజన్‌రెడ్డి, మునిరాజా, పప్పు శ్రీనివాసులు, సామంతుల సురేష్‌రెడ్డి, పెనుబోలు సుధీర్‌రెడ్డి, అల్లూరు ఊరు, అల్లూరు



పేట ఉత్స వ కమిటీ సభ్యులు, పోలేరమ్మ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజుపాలెంలో సామాజిక సాధికార బస్సుయాత్ర

**కొడవలూరు, డిసెంబర్ 26 ప్రభాతవార్త** వైఎస్‌ఆర్ పార్టీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా కొడవలూరు మండలంలోని నార్తు రాజుపాళెం నందు మంగళవారం కోటి 75 లక్షలతో సెంట్రల్‌లైటింగ్, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంసి విగ్రహాన్ని రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, జ్యోతిరావు పూలే, అబ్దుల్‌కలాం ,చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈకార్యక్రమంలో ముందుగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మ్యానిపెస్టులో చెప్పిన దానికంటే మించి చేశారని ప్రశంసించారు. పేద ప్రజల కష్టాలు తెలుసుకొని వారి కోసం సంక్షేమపథకాలను అందించిన ఆదర్శముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు. ఎస్‌సి, ఎస్‌టి,బిసి మైనార్టీల కుటుంబాల ఖాతాలలో నేరుగా బటన్ నొక్కి 981 కోట్ల రూపాయాలు వేయడం జరిగిందని అన్నారు.



ఉపముఖ్యమంత్రి రాజన్న దొర మాట్లాడుతు భారత రాజ్యాంగంలో చెప్పిన విధంగా అంబేద్కర్‌కి నచ్చిన విధంగా మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన పాలన అందిస్తున్నారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పేద ప్రజల అవసరాలు తీర్చే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. దళితులు గిరిజనులు మైనార్టీలు అగ్రవర్ణ పేదలకు ఎంతో దగ్గర అయ్యారని తెలిపారు. గతంలో దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఒక్క అడుగు వేస్తే అదే బాటలో జగన్‌మోహన్‌రెడ్డి కులాలకు, మతాలకు అతీతంగా అందరికి దగ్గరగా ఉంటున్నాడని తెలియజేశారు. ప్రత్యేక్షంగా ఎవ్వరి ప్రమేయం లేకుండా అవినీతికి తావు లేకుండా లక్షల కోట్లు రాష్ట్ర ప్రజల ఖాతాలలో వేస్తున్నారని వెల్లడించారు. అనంతరం మాజీ మంత్రి అనీల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతు మరోసారి రాష్టంలో అత్యధిక మెజార్టీతో వైసిపి ఎమ్మెల్యేలు గెలవనున్నారని, 2024లో వైసిపి అధికారంలోకి వస్తుందని అన్నారు. ప్రజలందరు కూడా మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సినిమా యాక్టర్ ఆలీ మాట్లాడుతు సిఎం జగన్‌ను ప్యాలిస్‌లో ఉన్న నాయకుడని చాలా మంది అంటారు ఆయన రాజన్న బిడ్డ ప్యాలెస్‌లో వున్నా... పేదవారి కడుపు చూస్తాడు.... అని పేర్కున్నారు. పాదయాత్ర చేస్తున్న సమయంలో ప్రతి పేదవారిని ఆకలి కేకలు విన్నాడు.... ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలకు సంక్షేమపథకాలు తీసుకొని వచ్చిన గొప్ప నాయకుడుని ప్రశంసించారు. ప్రసంగం ఆకట్టుకుంది. కోవూరు నియోజవకర్గం యువజన విభాగం అద్యక్షులు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు మేయర్ స్రవంతి, ఉదయగిరి ఇన్‌చార్జి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, అప్కాబ్ చైర్మన్ పలువురు చైర్మన్లు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మండలస్దాయి, గ్రామస్దాయి నాయకులు నియోజకవర్గం నుండి పెద్దఎత్తుననాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## వైభవంగా పౌర్ణమి గరుడ సేవ

**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీవారి గరుడ సేవ మహోత్స వాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. టిటిడి తరహాలో ప్రతి నెల పౌర్ణమిని పురస్కరించుకుని గరుడ సేవ మహోత్స వాలు నిర్వహిస్తుండటం తెలిసిందే. ఈ ఉత్స వంలో ఉభయకర్తలతో పాటు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు పాల్గొన్నారు.



## ఎస్‌ఈఐఎల్ ఎనర్జీకి సిఎస్‌ఆర్ ఇంపాక్ట్ అవార్డు

**ముత్తుకూరు, డిసెంబర్26, ప్రభాతవార్త** ప్రముఖ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ అయిన ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్‌కి అత్యుత్తమ సిఎస్‌ఆర్ ఇంపాక్ట్ అవార్డు లభించింది. కర్బన ఉద్గారాల తగ్గింపు (డికార్బనైజేషన్) కోసం కంపెనీ అమలు చేసిన అత్యుత్తమ పర్యావరణ అనుకూల విధానాలకు గుర్తింపుగా యుబిఎస్ ఫోరమ్స్ అనే సంస్థ ఎస్‌ఈఐఎల్ ఎనర్జీకి బెంగుళూరు లో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డు అందజేసింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత(సిఎస్‌ఆర్)లో భాగంగా ప్లాంటు పరిసర గ్రామాలు, ప్రాంతాల్లో సోలార్ వీధిలైట్లు, సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్స్, చెట్ల పెంపకం వంటి అనేక పర్యావరణ అనుకూల కార్యక్రమాలు ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ అమలు చేస్తుంది. ఈ సందర్భంగా కంపెనీ సిఎస్‌ఆర్ బృందాన్ని అభినందించిన ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సీఈవో శ్రీ రాఘవ్ త్రివేది ఎంపిక చేసిన రంగాల్లో తమ కమ్యూనిటీ అభివృద్ధి కోసం వివిధ కార్యక్రమాలు అమలుకు కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. ఇదిలా ఉంటే సిఎస్‌ఆర్‌లో భాగంగా విద్య, వైద్యం, కర్బన్ ఉద్గారాల తగ్గింపు, నైపుణ్య అభివృద్ధి, స్వయం ఉపాధిలో శిక్షణతో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటం వంటి ప్రధాన రంగాల్లో ఎస్‌ఈఐఎల్ ఎనర్జీ కృషి చేస్తుంది. అంగన్‌వాడీలకు సోలార్ రూఫ్‌టాప్ సిస్టమ్‌లు అందించడం, నేలటూరుపాలెంలో సోలాలర్ విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, డికెడబ్ల్యూ కళాశాల, పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లాంటి ప్రభుత్వ సంస్థల్లో ఏడాది కాలంలోనే 24,000లకు పైగా మొక్కలు నాటే కార్యక్రమాలు ఇందులో ఉన్నాయని సిఈవో శ్రీ రాఘవ్ త్రివేది తెలిపారు.

## ఘనంగా వంగవీటి సంస్మరణ కార్యక్రమం



**నెల్లూరు, డిసెంబరు26 ప్రభాతవార్త-విద్య** వగవీటి మోహన్‌రంగా వర్ ్ధంతిని పురస్కరించుకని ఆయన సంస్కరణ సభను మంగళవారం రాత్రి నగరంలోని స్థానిక టౌన్‌హాల్ పురమందిరంలో ఘంనగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ ముఖ్యఅతిధిగా పాల్గొని వంగవీటి చిత్రపటానికి పూలమాలలు వేని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు పేద, బడుగు, బలహీన వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యాలను ఎదరించి నిలబడిన బెజవాడ బెబ్బులి వంగవీటి మెహనరంగా అని కోనియాడారు. కుల మతాలకు అతీతంగా సామాన్యులపై జరుగతున్న అన్యాయాలను రంగా ఎదిరించారన్నారు. కాలనుగుణంగా ఎందరోనాయకులు వస్తు ఉంటారు. కాల గర్భంలో కలిసిపోతుంటారు గానీ మెహనరంగా లాంటి ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులు అరుదుగా ఉంటారన్నారు. రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో ఆయన ఓ ప్రత్యేకను చాటుకున్నారన్నారు. బడుగుల పై జరిగిన అన్యాయాలను ఎదిరించి వారికి నేనున్నా అంటూ ధైర్యంచెప్పి రాజకీయాల్లోకి తీసుకు వచ్చిన ఘనత రంగాకే దక్కుతుందని , ఆయన స్ఫూర్తితో అగనారికి వర్గాలకోసం నిలబడిన తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు రంగా మద్దతు దారులు చేయూత నివ్వాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు పసుపర్తి కిషోర్, బావిశెట్టి కిషోర్, గాదిరాజు అశోక్, భూపతి రాఘవన్న, సుధామాదవ్, సుభాషిని, శ్రీహరి రాయల్, వినోద్, శరత్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి గ్రహణం పట్టింది.. వీడాలంటే ప్రభుత్వం మారాలి

**నెల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త- వైద్యం** రాష్ట్రానికి గ్రహణం పట్టిందని, అది వీడాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బూదాటి రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌ల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్సీ ఆయనతో పాటు పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి సోమిరెడ్డి



చంద్రమోహన్‌రెడ్డి, అబ్దుల్ అజీజ్‌లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాధాకృష్ణ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకనే నేను టీడీపీలో చేరడం జరిగిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకి కార్మికులు అధికాంలో ఉండి సేవ, న్యాయం చేయాలే తప్ప, ఇబ్బందులకు గురి చేయకూడదన్నారు. తాను చంద్రబాబునాయకత్వాన్ని బలపరిచి పేద, మధ్య తరగతి ప్రజలు, కార్మికులకు సేవ చేసేందుకే పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాతో ఉండే ప్రతి ఒక్కరూ టీడీపీలో చేరి, పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్మికుల కనీస వేతనం చట్టాన్ని కూడా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలందరూ బాగుపడాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. 2024లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. దేగ దయాకర్‌రెడ్డి, నవీన్‌బాబు, కుమారి, గోపి, కోటేశ్వరరావు, నారాయణమూర్తి, వల్లెపు వెంకటేశ్వర్లు, కాశీం, శ్రీనివాసులు తదితులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికార బస్సుయాత్రకు బుచ్చి నుండి పెద్దఎత్తున



**బుచ్చి డిసెంబర్ 26 ప్రభాతవార్త** రాజుపాళెంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు బుచ్చిరెడ్డిపాళెం నుండి నాయకులు కార్యకర్తలు బస్సులలో బయలు దేరి వెళ్లారు. కోవూరు శాసనసభ్యులు నల్ల పరెడ్డిప్ర సన్నకుమార్‌రెడ్డి పిలుపు మేరకు బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని నగర చైర్‌పర్స న్,కౌన్సిలర్లు,నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున తరలి వెళ్లారు. అలాగే మండలంలోని పలు గ్రామాల నుండి వైసిపి నాయకులు,కార్యకర్తలు రాజుపాళెంకి వాహనాలలో పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## అల్లూరులో ఆడుదాం ఆంధ్రా ప్రారంభం



**అల్లూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని అల్లూరు రామకృష్ణా క్రీడా మైదానంలో మంగళవారం కమిషనర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వైసిపి జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్ పాల్గొని క్రీడాకారులనుద్దేశించి మాట్లాడారు. గ్రామాలలో క్రీడలను ప్రోత్సహించేందుకు జగనన్న ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టింద న్నారు. క్రీడాకారుల్లో నైపుణ్యతను వెలికితీసి క్రీడాపరంగా ఎన్నో అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ఎంతోమంది క్రీడాకారులు క్రీడల్లో ఉన్నత స్థానంలో చేరుకునేందుకు జగనన్న ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపిడివో జ్యోతి, స్పెషలాఫీసర్ మృదుల, పంచాయతీ ఇవో వరప్రసాద్, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, కావలి ఎయంసి వైస్ చైర్మన్ ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డి, జెడ్పీటీసీ వేణమ్మ, గుమ్మడి సురేంద్రబాబు, బీద రమేష్‌యాదవ్, కరీముల్లాషా ఖాదర్,ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శ్రీనివాసులు,గంగిరెడ్డి, క్రీడాకా రులు,వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాను సద్వినియోగం చేసుకోండి



**అనుమసముద్రంపేట ,డిసెంబర్26,ప్రభాతవార్త** : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను ఏఎస్‌పేట మండల కేంద్రమైన బిట్-1లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఎంపిపి పద్మజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు వారి ప్రతిభను ఈసందర్భంగా ప్రపంచానికి తెలియజేసే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ వారి నైపుణ్యాన్ని ఈ ఆటల్లో ప్రదర్శించి రాష్ట్ర దేశ స్థాయిలో గుర్తింపు పొందాలని కోరారు. ఏఎస్‌పేట సర్పంచ్ భర్త మండల మైనార్టీ నాయకులు షేక్ జిలానీబాష మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న ఆటల పోటీలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆటలు కూడా అంతే ముఖ్యమన్నారు. ప్రతి వ్యక్తి వారిలోని క్రీడాస్ఫూర్తిని వెలికితీసేందుకు ఇది మంచి అవకాశమన్నారు. మండలంలోని పలు సచివాలయాల పరిధిలో జరిగినీ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందానిబాషా, రాజవోలు సొసైటీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ పులిమి వెంకటరమేష్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు షేక్ షబ్బీర్‌బాషా, ఎంపిడిఒ ఎం.భాస్కర్, తహసిల్దార్ లక్ష్మీనర్శింహం, కార్యదరి ్శ యస్దానిఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రామ స్థాయి క్రీడాకారులను గుర్తించడమే లక్ష్యం



**వింజమూరు ,డిసెంబర్26,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ స్థాయి నుండి యువతలో క్రీడాసూ ర్తిని పెంపొందించేందుకు యువతలో దాగి ఉన్న క్రీడానైపుణ్యాన్ని గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్రా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారని ఉదయగిని నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతమెన్నడూ ఏ ప్రభుత్వంలో కూడా చేయని విధంగా వైఎస్‌ఆర్‌సిపి హయాంలో క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఈకార్యక్రమాన్ని చేపట్టారన్నారు. క్రిస్‌మస్ , సంక్రాంతి, భోగి, కనుమ పండుగలు అన్ని కూడా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో క్రీడాకారులను చూస్తే పండుగ వాతావరణం కన్పిస్తున్నాయన్నారు. క్రీడాకారులు ఉత్సాహంగా, ఉల్లాసంగా క్రీడల్లో పాల్గొన్నారన్నారు. క్రీడల్లో వారి వారి ప్రతిభను చాటేందుకు గొప్ప అవకాశమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రతిభకలిగి గ్రామస్థాయిలోనే క్రీడాకారులు ఉండిపోయే వారన్నారు. నేడు జగనన్న ప్రభుత్వంలో అలాంటి వారిని క్రీడల్లో ప్రోత్సహించి వారి ఆటలను పరిచయం చేస్తూ క్రీడాకారుల్లో నిజమైన క్రీడాస్ఫూర్తిని తీసుకురావడం జరుగుతుందన్నారు. సచివాలయ స్థాయి నుండి మండలం , నియోజకవర్గం, జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. కేవలం చదువుల్లోనే పరిమితం కాకుండా క్రీడల్లో ప్రతిభ కనపరచి ఎదగాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్తేజానికి తోడ్పడతాయన్నారు. క్రీడాకారులతో కలసి క్రీడలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ యువనేత మేకపాటి అభినయరెడ్డి, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు, ఎంపిడిఒ రాజేష్‌బాబు, మండల ఉపాధ్యక్షుడు ఆనంగి రమణయ్య, ఎంపిటిసి సభ్యులు పల్లాల కొండారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్ నల్లగొండ్ల సృజన , సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, బిసి సంక్షేమాధికారి వెంకటయ్య, జెసిఎస్ కన్వీనర్ పల్లాల కొండారెడ్డి, బిసి సెల్‌కార్యదర్శి భోజనపు గోపి, సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, జిల్లా వైసిపి ప్రచార కార్యదర్శి అంకిన పల్లి నర్సింహారెడ్డి , మాజీ మండల కన్వీనర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, వైసిపి యువజన నాయకులు గణపం రమేష్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు యాకసిరి భవాని, నీలం సంజీవరెడ్డి, సూరం వినోద్‌రెడ్డి మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, మిడదాల రాజారెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, షేక్ నజీర్‌బాషా, మండాది గోవిందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, పిడి ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పిఇటిలు రజనీవిలాసిని, తిరుపాలురెడ్డి పాల్గొన్నారు.

## దేశానికి రామరాజ్యమే శరణ్యం



**వింజమూరు ,డిసెంబర్26,ప్రభాతవార్త** : దేశానికి రామరాజ్యామే శరణ్యమని ఉదయగిరి బిజెపి నాయకులు ముడమాల రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఉదయగిరి నియోజకవర్గం విస్తృత పర్యటనలో భాగంగా వింజమూరుకు వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో , రాష్ట్రంలో బిజెపి అధికారంలో ఉంటే అవినీతికి తావులేని పాలన ప్రజలకు అందుతుందనా న్నరు. ప్రస్తు తం రాష్ట్ర పరిస్థితులు సరిగా లేవని ప్రజలను సన్మార్గంలో పయనించేందుకు రాష్ట్రంలో రామరాజ్యం రావాలంటే బిజెపి ని ఆదరించి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి యువత పాల్గొన్నారు.

## అట్టహాసంగా ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ప్రారంభం



**అనంతసాగరం,డిసెంబర్26,ప్రభాతవార్త** : మండలంలోని సోమశిల, ఉప్పలపాడు, చిలకలమర్రి, కామిరెడ్డిపాడు, కొత్తపల్లి, రేవూరు, వెంగంపల్లి, అనంతసాగరం జిల్లా ఉన్నతపాఠశాలల్లో మంగళవారం ఆడుదాం ఆం ధ్ర క్రీడా పోటీలను అట్టహాసంగా అధికారులు ప్రారంభించారు. సోమశిలలో మండల విద్యాధికారి-1 ఎం.బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట ఆలడుతూ గ్రామీణప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేసదుద్దేశంతో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. గ్రామ సచివాలయాల స్థాయిలో 26నుండి జనవరి 9వ తేదీ వరకు ,మండల స్థాయి జనవరి 10నుంచి 23వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పుల్లయ్య, వైసిపి నాయకులు బట్రెడ్డి పోలిరెడ్డి, గుండుబోయిన వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం ప్రారంభం



**సైదాపురం, డిసెంబర్ 26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం మంగళవారం మండలంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సైదాపురం జడ్పీహైస్కూల్ ప్రాంగణంలో మండల ప్రత్యేకాధికారి శ్రావణ్‌కుమార్ ప్రారంభించారు. అలాగే కలిచేడు గ్రామంలో ఎంపీపీ పలుగోటి పెంచలమ్మ, ఆర్‌వైజీపాలెంలో మండల జేసీఎస్ కన్వీనర్ గుంటమడుగు శ్రీనివాసరాజు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో ఉన్న 19 సచివాలయాల పరిధిలో 13 ప్లేగ్రౌండ్స్‌లో ఐదు రకాల ఆటల పోటీలకు సంబంధించి 47 టీమ్స్‌కు గేమ్స్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. తహశీల్దార్ శ్రీనివాసులు, సైదా పురం సర్పంచ్ వెందోటి శారదమ్మ, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ నాయుడు, ఉప సర్పంచ్ బొలిగర్ల శివకు మార్ యాదవ్, పీటీ కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు రామ్‌గోపాల్‌రెడ్డి, వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో ప్రతిభ కనపరిచిన వ్యవసాయకళాశాల విద్యార్థులు



**ఉదయగిరి,డిసెంబర్26,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల నుండి ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో డిసెంబర్ 19వ తేదీ నుండి 21వ తేదీ వరకు విశ్వవిద్యాలయ స్థాయిలో వ్యవసాయ కళాశాల మహానందిలో నిర్వహించిన అంతర్‌కళాశాల మూడవ దశ క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.ఈ పోటీలకు 29మంది బాలురు అర్హత సాధించారు డీన్ టి.గోపికృష్ణ తెలిపారు.ఈ బృందంలో క్రీడల్లో విజేతలుగా నిలబడిన పి.విష్ణు అథెంటిక్స్ 200మీటర్ల కాంస్య పథకాన్ని సాధించారని,పి.లక్ష్మణ్ లాంగ్‌జంప్‌లో రజిత పథకాన్ని సాధించారని ,రన్నింగ్‌లో ఎ.మణికంఠ,వి.శివరాజు,జి.పవన్‌కుమార్,పి.విష్ణు స్వర్ణ పథకాలు సాధించారని తెలిపారు. పథకాలను సాధించిన విద్యార్థులను కళాశాలలో డాక్టర్ టి.గోపికృష్ణ ఘనంగా సన్మానించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల విభాగాధిపతులు ఎమ్.కిషన్‌తేజ్,రమణ,ఎన్.శోభా రాణి,బి.క్రాంతి కుమారి,ఈ.రాజేశ్వరి తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలిపారని ఆయన తెలియ జేశారు.

## బడుగు వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్‌రంగా



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** బడుగు వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్‌రంగా అని కాపునాడు నేతలు కొనియాడారు. కావలి కారొనేషన్ రీడింగ్ రూమ్ ఆవరణలో వైసిపి నేత దేవరకొండ శ్రీను ఆధ్వర్యంలో మంగళవారం వంగవీటి మోహన్‌రంగా 35వ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావలి టిడిపి నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రముఖ సర్జన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. కావలిలో వంగవీటి మోహన్‌రంగా విగ్రహ ఏర్పాటు కోసం లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందరి ప్రశంసలు అందుకున్నారు. కాపు సోదరులు ఒకే తాటిపై నిలబడి ఐక్యతను చాటిచెప్పాలన్నారు. కాపు సోదరులు రాజకీయంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం వంగవీటి మోహన్‌రంగా అన్నారు. పార్టీలకతీతంగా కాపు సోదరులను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఎంతైనా వుందన్నారు. దేవరకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ మహానాయకుడు వంగవీటి రంగా అన్నారు. పేదల పెన్నిధిగా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ప్రజాసేవ చేయాలన్నారు. ముసునూరు ఆటోనగర్ కత్తి దాడిలో మృతి చెందిన కాపు సోదరుడు, గాయపడిన కాపు నాయకులకు అండగా నిలబడతామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు, వైసిపి నేత చెన్నకేశవులనాయుడు, జనసేన సమ్మను వెంకట సుబ్బయ్య, బెల్లండకొండ వెంకటేశ్వర్లు,కాపు నేతలు పోకల వెంకటేశ్వర్లు, నరసింహ, సాదు శ్రీధర్, రామిశెట్టి కిషోర్, మారిశెట్టి రమేష్, చలపతిరావు, పాశం శ్రీనివాసులు, పగడాల శ్రీను, కాపు నేతలు, మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం నేత బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబులు మాట్లాడారు. సిపిఐ దేశ స్వాతంత్ర ఉద్యమంలో ఎనలేని పాత్ర పోషించిందన్నారు. కార్మిక, కర్షక, రైతు, వ్యవసాయ కార్మికుల కోసం సిపిఐ అలుపెరగని పోరాటం సాగిస్తుందన్నారు. ఒక్క శాతం వున్న పెట్టుబడిదారి వర్గం 99 శాతంగా వున్న శ్రమజీవుల కష్టార్జితాన్ని లాభం పేరుతో దోచుకుంటున్నారన్నారు. కార్మిక వర్గం ప్రజా పోరాటాలలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. పెద్దనోట్ల రద్దు, జిఎస్టీ అమలులో, కరోనా నియంత్రణలో కేంద్రం వైఫల్యం చెందిందన్నారు. రాజధాని అమరావతికి శంఖుస్థాపన చేసిన నరేంద్ర మోడీ మట్టి, నీళ్లతో సరిపెట్టడం జరిగిందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడు రాజధానుల పేరిట నాటకలాడటం పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంభిస్తున్న పరిస్థితులలో దేశ, రాష్ట్ర ప్రజలు,రాజధాని రైతులు రోడ్డున పడ్డారన్నారు. రానున్న ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సాగనంపాలని పిలుపునిచ్చారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా శ్రీ రామ భక్తబృందం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ఘనంగా విష్ణుసహస్రనామ పారాయణం



**కోవూరు, డిసెంబరు 26 ప్రభా తవార్త** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదం డరామ స్వామి దేవస్థానంలో మం గళవారం మార్గశిర పౌర్ణమి పర్వ దినం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను ప్రత్యేకంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామ భక్తబృందం ఆధ్వర్యంలో విష్ణుసహస్ర నామ పారాయణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, భక్తులు ఉన్నారు.

## నారాయణ తిరుగులేని మెజార్టీతో గెలవాలి



**నెల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త- వైద్యం** నగర నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి పొంగూరు నారాయణ 50 వేల ఓట్ల మెజార్టీతో గెలిచేలా కష్టపడి పనిచేయాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని 49వ డివిజన్‌లోని మహిళలతో శ్రీనివాసరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ చేస్తున్న అరాచకాలను ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. అప్పుడే రానున్న ఎన్నికల్లో పొంగూరు నారాయణ తిరుగులేని మెజార్టీతో గెలవడం సాధ్యమవుతుందని కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. ఇలాగే మరో నాలుగు నెలలు మహిళలపై జరుగుతున్న దాడులు, మానభంగాలు హక్కులను ప్రజలకు వివరించాలనిఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ టీడీపీ మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం



**ముత్తుకూరు,డిసెంబర్26,ప్రభాతవార్త** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని ఫిషెస్ కాలేజీ మైదానంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపీపీ గండవరం సుగుణ,సర్పంచ్ లక్ష్మీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా తహశీల్దార్ బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రశ్నాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉంద న్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువకుల్లో వారి నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ఒక స్థాయికి తీసుకుని వెళ్లేందుకు ఎంతగానో దోహదపడుతుందని ఆయన అన్నారు.ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ని ఎంతో ఇష్టంగా చూస్తున్నారని,ఆడుతున్నారని ఆయన అన్నారు.క్రీడలు మానసిక వికాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్‌కుమార్,ముత్తుకూరు పంచాయతీ కార్యదర్శి చక్రం వెంకటేశ్వర్లు,స్థానిక నాయకులు లక్ష్మారెడ్డి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రాను ప్రారంభించిన అధికారులు



**కలువాయి డిసెంబర్ 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు పరస్తున్న ఆడుదాం ఆంధ్రకార్యక్రమాన్ని సచివాలయం ఒకటి పరిధిలో మంగళవారం అధికారులు లాంచనంగా ప్రారంభించారు. బివిఎన్‌ఆర్ జడ్‌పిహైస్కూల్ నందు ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా కార్యక్రమాన్ని ప్రారంభించి క్రీడాకారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ గోవర్ధన్ మాట్లాడుతు గ్రామస్దాయి నుండి యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకే వారిలోని క్రీడానైపుణ్యాన్ని గుర్తించేందుకు ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. అనంతరం క్రికెట్ వాలిబాల్,బ్యాట్‌మెంటన్,కబడీ,కోకో వంటి 5 అంశాలలో క్రీడలను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. యువతలోని ప్రతిభను గుర్తించడంతోపాటు వారికి సర్టిఫికేట్స్‌ను నగదు పురస్కారాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి క్రీడాకారులు ఈక్రీడా పోటీలలో పాల్గొని క్రీడలలో రాణించి ప్రతిభను చాటాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అనితా,తహసిల్దారు స్వర్ణ,ఎంఇఒ శేషగిరిరావు,పంచాయితీ కార్యదర్శి సుధాకర్,జివి మురళీకృష్ణా,సచివాలయ సిబ్బంది,క్రీడాకారులు పాల్గొన్నారు.

## బోగోలులో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం ప్రారంభం



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని 16 సచివాలయాల పరిధిలో ఆరు క్రీడా మైదానాలలో వీటిని ప్రారంభించారు. విశ్వనాధరావుపేట పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో గ్రామ సర్పంచ్ గండూరు మంజుల, బిట్రగుంట రైల్వే ఇన్స్‌టిట్యూట్ గ్రౌండ్‌లో జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, బోగోలు సర్పంచ్ పందిపాటి అనిత, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తదితరులు ప్రారంభించారు. ఆయా సచివాలయాల పరిధిలో ప్రత్యేకాధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ క్రీడలు ఇన్‌చార్జ్ ఎంపిడివో రేవూరు గోవిందరావు, మండల తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌లు పర్యవేక్షించారు.

## బోగోలులో దత్తజయంతి



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** మండల కేంద్రమైన బోగోలులోని స్వర్గీయ అమర బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళవారం దత్తజయంతి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి ఆలయ పూజారి వేదగిరి నరసింహాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిసేవకులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ భీమా పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట బిట్ 2 సచివాలయ పరిధిలో పేరాబత్తిన సుధారాణికి మంగళవారం వైఎస్ఆర్ భీమా పథకం కింద ఆర్థిక సహాయాన్ని వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ కావ్యలు అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాల అండగా వుంటామని వారు హామీ ఇచ్చారు.

## పసుపులేటి సుధాకర్‌ని సత్కరించిన జంగా సుబ్రహ్మణ్య శాస్త్రి



**కావలి రూరల్, డిసెంబరు 26 ప్రభాతవార్త** పిఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్‌ని కావలిలోని ఆయన కార్యాలయంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా పౌరోహిత సంఘం అధ్యక్షుడు, తెలంగాణా బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేత జంగా సుబ్రహ్మణ్యశాస్త్రి కలిసి శబరిమలలోని అయ్యప్పస్వామి ప్రసాదం అందజేసి శాలువాతో సత్కరించారు. నూతన సంవత్సరంలో అనుకున్న విజయాలు సాధించాలని సంఘం సభ్యులు పసుపులేటికి ఆశీస్సులు అందించారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ఉన్నత గౌరవం ఇచ్చే సుధాకర్‌కు కావలిలో తనకు వున్న అనుబంధంతో బ్రాహ్మణ సమాజం కూడా మద్దతు ఇచ్చేలా సహకారం అందిస్తామని తెలిపారు.

## ఉదయగిరిలో ఆటో-బస్సు ఢీ ప్రయాణికులకు స్వల్ప గాయాలు



**ఉదయగిరి, డిసెంబర్26, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని కావలి రూ ట్‌లో బస్సు-ఆటో యాక్సిడెంట్ జరి గింది. ఉదయగిరి నుండి కావలి రూ ట్‌లోని క్రిస్టియన్ పేటకు ఆటోలో వెళ్తున్న వారిని కావాలి-కడప ఎక్స్‌ప్రెస్ బస్సు ఆటో వెనుక భాగాన్ని ఢీ కొనడం జరిగింది. ఈ ఘటనలో ఆటో వెనుక భాగం పూ ర్తిగా దెబ్బతిని రోడ్డువైపున ముళ్లపొదల్లోకి దూసుకుపోయింది. అందులో ఉన్న మహిళలకు, వృద్ధులకు స్వల్ప గాయాలు కాగా వారిని చికిత్సనిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రత్యక్ష సాక్షుల కథనంమేరకు ముందుగా వెళ్తున్న ఆటోకు వానరం అడ్డురాగా సడన్ బ్రేక్ వేయడంతో వెనుకనే వస్తున్న ఆర్టీసి బస్సు బలంగా ఢీకొట్టడం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ప్రయాణికులకు స్వల్ప గాయాలు తప్ప అదృష్టవశాత్తు ఎవరికి ఏమి జరగలేదు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని గండిపాలెంలో ప్రారంభించిన మండల అధికారులు



**ఉదయగిరి, డిసెంబర్26, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలో గల బాలుర రెసిడెన్సియల్ స్కూల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ఎంపిడివో డి. ఈశ్వరమ్మ, తహశీల్దార్ సాని శ్రీనివాసులురెడ్డి క్రీడా జ్యోతిని వెలిగించి ఆటలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి సూచనల మేరకు ఆడుదాం ఆంధ్ర క్రీడాపోటీలకు సదుపాయాలన్నీ సమకూర్చామని క్రీడాపోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వెంగలరావునగర్ సచివాలయ పరిధిలో పేర్లు నమోదు చేసుకున్న క్రీడాకారులందరూ పాల్గొన్నారని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కోఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్, ఉదయగిరి మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి, మట్ల లక్ష్మయ్య, ఎంఈవో తోట శ్రీనివాసులు, విఆర్వో బిల్లుపాటు వెంకటేశ్వర్లు, గండిపాలెం సర్పంచ్ గొల్లపల్లి కల్పన, వెంగలరావునగర్ సర్పంచ్ తిరుపతయ్య, పంచాయతీ కార్యదర్శి అమర్‌నాథ్‌రెడ్డి, షేక్. రియాజ్, భాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహక నగదు బహుమతులు అందిస్తాం



**దుత్తలూరు(వరికుంటపాడు), డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ఆడుదాం ఆంధ్రా కార్యక్రమములో పాల్గొనే క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు భాధ్యతగా నగదు బహుమతులను తన సోంత నిధులను అందజేస్తామని ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం దుత్తలూరు మండల కేంద్రంలోని వైకాపా నియోజకవర్గ పార్టీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో యువతను మరింత ప్రోత్సాహించేలా క్రికెట్‌లో ప్రథమ స్థానంలో నిలిచిన వారికి 12116 రూపాయలు, ద్వితి యస్థానం లో 7116 రూపాయలు, కబడ్డిలో ప్రథమ స్థానం కి 10116 రూపాయలు, ద్వితియస్థానం కి 7116, వాలీబాల్ లో ప్రథమ స్థానంకి 10116, ద్వితియ స్థానం కి 7116 రూపాయలు, షటిల్ లో ప్రథమ స్థానం 5116, ద్వితియ స్థానం కి 3116 రూపాయలు, కోకో లో ప్రథమ స్థానం 7116, రెండవ బహుమతి 5116 రూపాయలను నగదు తన సొంత నిధులను వెచ్చించి బహుమతులను అందజేస్తామని తెలిపారు. మండల స్థాయిలో క్రీడాకారులు విజయం సాధించి, జిల్లా , రాష్ట్ర స్థాయిలో సైతం మన నియోజకవర్గ క్రీడాకారులు పాల్గొని, విజయం సాధించాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమములో మండల పార్టీ కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతిరెడ్డి జయసింహారెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ అన్నపురెడ్డివెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపిటిసి సభ్యుడు బంకా ప్రసాద్‌రెడ్డి, నేతలు బంకా వెంగల్‌రెడ్డి, కండ్లగుంట జయరామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దొంతిరెడ్డి ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాంఆంధ్ర



**జలదంకి, డిశంబర్26, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం యువతలో వుండే ప్రతిభను వెలికితీసేందుకు ప్రతిష్టాత్మకంగ చేపట్టిన ఆడుదాఆంధ్ర క్రీడాసంబరం మంగళవారం జలదంకిలో అట్టహాసంగ కోలాహ లం మధ్య ప్రారంభమయ్యాయి. స్తానికి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో ప్రారంబోత్సవ కార్యక్రమం మహిళలు, యువత, అదికారులు, నాయకుల సందడిమద్య మొదలైంది, ముందుగ సర్పంచ్ చలంచర్ల అనూరాద అద్యక్షతన నేతలు, అదికారులు కార్యక్రమ ఉద్దేశాన్ని వివరించారు. ఈక్రీడా పండుగను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అందరు ప్రతిజ్ఞచేసిన అనంతరం క్రీడాకారుల పరిచయ కార్యక్రమం జరిగింది . ఆటలు ప్రారంభమయ్యాయి, గ్రామీణ క్రీడ కబడి, వాలీబాల్ తదితర ఆటలు హోరాహోరీగ జరిగాయి. మ ద్యా హ్నాం నుంచి సోమవరప్పాడు, బ్రాహ్మణక్రాక, చింతలపాళెం, జమ్మలపాళెం గ్రామాలలో ఆయా సచివాలయాల పరిదిలో నిర్వహించారు. మొత్తం 13సచివాలయాల పరిదిలో 5 మైదానాలలో 563టీములు పాల్గొననున్నాయని ఎంపిడివ సింగయ్య తెలిపాడు ఈసందర్భంగ వై.సి.పి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండారెడ్డి మాట్లాడుతు యువతకోసమే ఆడుదాంఆంధ్ర అని అన్నారు. దీనివల్ల మాన సిక ఆరోగ్యంతోపాటు స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారి ఈక్రీడాసంబరం మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలోనేనని వివరించారు. కావున రాబోయే సాదారణ ఎన్నికల్లో మరోమారు జగన్‌మోహన్‌రెడ్డి వెంటవుండి మరోమారు అవకాశం కల్పించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి, సొసైటి అద్యక్షుడు రవిరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, తహసిల్‌దార్ రమణారావు. ఎంఇఒలు శ్రీధర్, నాగేశ్వ రరావు, తదితరులు పాల్గొ న్నారు.

## 14వ రోజుకు చేరుకున్న అంగన్‌వాడీల నిరసన దీక్ష



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న నిరసన దీక్ష మంగళవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జిల్లా అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సుజాతమ్మ మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెల పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన చేస్తున్నా ఈ ప్రభుత్వంలో ఇసుమంతైనా స్పందన లేదన్నారు. తాము అడిగింది గొంతెమ్మ కోర్కెలు కాదని, పాదయాత్రలో ఇప్పటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిందే అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతూ పళ్లాలు, గరిటెలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు నేతలు విజయమ్మ, సుభాషిణి, ఉన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్రా



**బుచ్చి డిసెంబర్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభం అయింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, 7 వవార్డు కౌన్సిలర్ షేక్ షకిలాబేగం వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఏ సాంబశివారెడ్డి, ఏడి సోమయ్య, ఎంపిడిఒ నరసింహరావు, తహసిల్దారు సుధీర్, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు మొట్టమొదటి సారిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్భుతమైన ఆలోచనతో వార్డు, సచివాలయాల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారులలో నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని ప్రోత్సహించాలని ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం షేక్ షకిలా బేగం మాట్లాడుతు గ్రామీణప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారిలో ఉన్న ప్రావిణ్యతను గుర్తించి వారిని రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తయారు చేయాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. ఈకార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ఆమె ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ, రహమత్‌భాషా, వెంకటశివకుమార్‌రెడ్డి, యానాదిరెడ్డి, చీర్ల ప్రసాద్‌యాదవ్, బెళ్ళం మల్లారెడ్డి, సచివాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, వైసిపి నాయకులు కోడూరు మదుసూదన్‌రెడ్డి, మోర్ల భరత్, డాక్టర్ అల్లాబక్ష, క్రీడాకారులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం

**వరికుంటపాడు, డిసెంబర్ 26, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ఆశయంతో గ్రామీణ స్థాయిలో దాగి ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు మండ లంలో ఎంతో ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి ఆధ్వర్యంలో మండల పార్టీ కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, మండల జెసిఎస్ కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లు రెడ్డి పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి యర్రా ఓబయ్యలు పోటీలను ప్రారంభించారు. తూర్పు బోయమడుగుల సచివాలయం పరిధిలో తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసు లు, తూర్పు బోయమడుగుల సర్పంచ్ చల్లకొలుసు నాగరాజు, చెన్నంపల్లి సర్పంచ్ ఎరమల ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నీలం పుష్పలతలు పోటీలను ప్రారంభించారు. అలాగే తోటలచెరువుపల్లి సచివాలయం పరిధిలో తోటలచెరువుపల్లి గ్రామ సర్పంచ్ పేర్ణంపాటి పెద్ద మౌలాలి, యర్రంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నాదెండ్ల పెద్దరంగయ్య, ఎంఈఓ షేక్ ఫావుద్దీన్, ఈఓఆర్డి సికిందర్, పంచాయతీ కార్యదర్శి గడ్డం సంపూర్ణ పోటీలను ప్రారంభించారు. గణేశ్వరాపురం సచివాలయం పరిధిలో తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున క్రికెట్ బ్యాట్ పట్టి పోటీలను ఆరంభించగా, కందుకూరు డిఎల్‌డిఓ పద్మజా, వైకాపా నాయకుడు బాదం నారాయణరెడ్డి, విఆర్ఓ నరసింహ ప్రారంభించారు. పెద్దిరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో ఎంఈఓ షేక్ షావు ద్దీన్, జిల్లా యువజన కార్యదర్శి బొల్లా మురళి, పంచాయతీ కార్యదర్శి పావులూరి సురేష్, పిడుగు రవీంద్ర పోటీ లను ప్రారంభించారు. కాంచెరువు సచివాలయం పరిధిలో మండలపార్టీ కన్వీనర్ మందలపు తిరు పతినాయుడు, సొసైటి అధ్య క్షులు గుంటుపల్లి రామాంజనేయులు పంచాయతీ కార్యదర్శులు షేక్ జిలాని, దస్తగిరి మౌలాలి లు పోటీలు ప్రారంభించారు. ముందుగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. తిమ్మారెడ్డిపల్లి సచివాలయం పరిధిలో సచివాలయ కన్వీనర్ గుమ్మళ్ళ రమేష్, మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ జిలానీ భాష, ఉపసర్పంచ్ రసూల్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మాలకొండయ్య, పంచాయతీ కార్యదర్శి బద్దిపూడి హరిలు పోటీలు ప్రారంభించారు. ఈపోటీలలో క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఆయా కార్యక్రమాల్లో నేతలు పోలుబోయిన మల్లికార్జున, రేగలగడ్డ బంగారుబాబు, బండారు వెంకటరత్నం, మేడిద వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించాలి



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించి పనిభారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కోవూరు తహసీల్దార్ పద్మజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా ఆశాలను మార్పు చేసి 10 లక్షల మేర గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు. ఏఎన్ఎం , హెల్త్ సెక్రటరీ నియామకాల్లో ఆశాలకు వెయిటేజ్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు మండలంలోని ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## ఉనికి కాపాడుకునేందుకే ప్రతిపక్షాలు వెంపర్లాట



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ప్రజలను మభ్యపెట్టడమే ప్రధాన లక్ష్యంగా టీడీపీ జనసేన నేతలు తుచ్ఛ రాజకీయాలు చేస్తున్నారని, వారు చెప్పే లేనిపోని మాటలను నమ్మే పరిస్థితుల్లో కోవూరు ప్రజానీకం లేదని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుమ్మలదిబ్బ సమీపంలో ఉన్న కలుజు వద్ద బ్రిడ్జి అవసరమని ఇటీవల కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రభుత్వంతో మాట్లాడి 2.45 కోట్లు నిధులు మంజూరు చేయించారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ నెల 29వ తేది ఈ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం టీడీపీ , జనసేన నాయకులు కలిసి కలుజు ప్రాంతంలో ఉన్న చిన్న చిన్న గుంతలను పూడ్చడం హాస్యాస్పదం అన్నారు. కేవలం తమ ఉనికిని కాపాడుకునేందుకే ఈ ప్రతిపక్ష నాయకులు ఇటువంటి జిమ్మిక్కులు చేస్తున్నారని, వారి మాటలు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ప్రసన్నకుమార్‌రెడ్డి పయనింపజేస్తుంటే విమర్శలు చేయడం మంచిది కాదన్నారు. గతంలో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ బ్రిడ్జిపై ఎందుకు దృష్టి పెట్టలేదన్నారు. ఇప్పటికైనా జనసేన, టీడీపీ నాయకులు ప్రభుత్వంపైన అవాకులు, చవాకులు పేలడం మానుకోకపోతే ప్రజలే వారిని తరిమి కొడతారన్నారు. కరోనా సమయంలో ఈ నాయకులు ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. తాము, తమ ఎమ్మెల్యే, అధికారులు, వలంటీర్లు ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా ప్రజల మధ్యే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, మండల పార్టీ కన్వీనర్ సూబ్బరెడ్డి, వైసీపీ నేతలు సుధాకర్, జుబేర్ బాషా, విజయకుమార్, ఎంపీటీసీ సభ్యులు వేణు, శ్రీధర్, వెంకటరమణారెడ్డి, చిరంజీవి, అంజన్‌రావు, ఉన్నారు

## ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభం



**పాటూర(కోవూరు), డిసెంబరు 26 ప్రభాతవార్త :** మండలంలోని పాటూరు, గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం మొత్తం 4 సచివాలయాల పరిధిలో ఈ ఆడుదాం ఆంధ్ర పోటీలు ప్రారంభమయ్యాయి. పాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలను గ్రామ సర్పంచ్ బైనా శ్రీదేవి ప్రారంభించారు. అనంతరం ఉత్సాహంగా ఈ పోటీలు ప్రారంభమయ్యాయి. ఎంపీడీవో శ్రీహరి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రమణయ్య, పీఈటీ వెంకటసుబ్బమ్మ, నేతలు ప్రసాద్, కె. మల్లికార్జున, ఎంపీటీసీ సభ్యుడు విజయసేనారెడ్డి, ఆదిరెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యుడు సుబ్బరాయుడు ఉన్నారు.

## రైల్లో నుంచి జారిపడి వ్యక్తి మృతి

**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని అల్లూరు రోడ్డు-తలమంచి రైల్వే స్టేషన్ల మధ్య మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి రైలులో నుంచి జారిపడి మృతి చెందాడని జిఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతుడి వయసు 35 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వుంటుందని అతని వద్ద దానాపూర్ నుండి జాలార్‌పేట వరకు ప్రయాణించే రైలు టికెట్ వుందని తెలిపారు. మృతదేహాన్ని కావలి ఏరియా వైద్యశాలకు శవపరీక్ష నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సాగునీరు అందరికి అందేలా కృషి చేస్తా



**బిట్రగుంట, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలి కాలువ కింద ఎస్వీపియం ఛానల్ పరిధిలో సాగునీరు అందరికి అందేలా చూసి ప్రతి ఎకరా పంట పండేలా చర్యలు తీసుకుంటామని కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చెప్పారు. బోగోలు పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఎస్వీపియం. డియం ఛానల్ పరిధిలోని రైతులు,ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐఎబి సమావేశంలో డెల్టా ప్రాంతానికే అప్పటి పరిస్థితులను బట్టి సాగునీరు అందించాలని తీర్మానించామని నాన్‌డెల్టా పరిధిలోని కావలి కాలువ, ఎస్వీపియం ఛానల్, దామవరం మైనర్ ఛానల్ వీటికి సాగునీరు వదిలేది లేదని స్పష్టం చేశామన్నారు. అయితే తుఫాన్, భారీ వర్షాల వల్ల సోమశిలకు నీరు రావడం, చెరువులు నీటి వుండటం ఈ కారణం వల్ల కాలువ కింద కూడా రైతులు పంటలు సాగుచేసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. రైతులు, ఇరిగేషన్, సోమశిల అధికారులు సమన్వయంతో నీటిని పొదుపు చేసుకొని పంటలు పండించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.ఈ విషయంలో రైతుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ సమన్వయ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుయాదవ్, నాగులవరం సొసైటీ అధ్యక్షులు సుంకె మాల్యాద్రినాయుడు, పలువురు ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్, సోమశిల అధికారులు, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## యువతలో ప్రతిభను వెలికితీసేందుకే 'ఆడుదాం ఆంధ్రా'



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** దేశ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా యువతలో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకే 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ జెడ్పీ క్రీడా మైదానంలో తొలి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్ని మంగళవారం కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. క్రీడా పోటీలకు జ్యోతిప్రజ్వలన గావించారు. నేషనల్ ఫ్లాగ్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఆడుదాం ఆంధ్రా అందరి ఆటగా ఆయన అభివర్ణించారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయికి, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి క్రీడాకారులను ప్రోత్సహించి వారి ప్రతిభకు పట్టంకడటం జరుగుతుందన్నారు. క్రీడల్లో కావలి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు.క్రీడాకారులను ఉత్తేజపరిచేందుకు ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి వాలీబాల్, క్రికెట్ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఖోఖో కోర్టు, వాలీబాల్ కోర్టు, క్రికెట్ కోర్టులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, కుందుర్తి శ్రీనివాసులు, కనపర్తి రాజశేఖర్, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తదితర వైసిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరువ్యాపారుల వద్ద మామూళ్ళు..ఛీ



**నెల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త- వైద్యం** వైసీపీ పాలకులు వ్యాపారుల వద్ద సిగ్గు లేకుండా నెలవారి దందాలకు పాల్పడటం సిగ్గుచేటని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని 6,7,8వ డివిజన్ స్టోన్ హౌస్‌పేటలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణకి డివిజన్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లప చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే చిరువ్యాపారుల వద్ద కూడా నెల మామూళ్లు వసూళ్లు చేయడం దారుణమన్నారు. ఇది మంచి పద్ధతి కాదని వైసీపీ నాయకులకు హితవు పలికారు. ఫుట్‌పాత్‌పై చిన్న చిన్న కూరగాయాలు, అరటి పండ్లు వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారుల వద్ద కూడా పాలకులే మామూళ్ల దందాలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. అలాంటి వ్యవస్థన్ని మనం నిర్మూలించాలని కోరారు. ఈ దందాలు ఒకప్పుడు ఉండేవని, ఇప్పుడు ప్రజల్లో అవగాహన పెరిగిందని, టెక్నాలజీ కూడా పెరిగిందని, ఈ రోజుల్లో కూడా స్టోన్ హస్‌పేటలోని చిరు వ్యాపారుల వద్ద మామూళ్ల వసూళ్లు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. పాలకులే వచ్చి ఎవరెవరు వసూళ్లు చేస్తున్నారో అడిగి తెలుసుకోవాలని చురకలంటించారు. ఈ వసూళ్లు గవర్నమెంట్, మున్సిపాలిటీ వాళ్లు చేయడం లేదని, నాయకులే చేస్తున్నారని ఆ చిరు వ్యాపారులు చెబుతుండటం బాధాకరమన్నారు. నెల్లూరు అభివృద్ధి టీడీపీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ప్రజలే చెబుతుండటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ టీడీపీనే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని అన్నారు. గతంలో ఏ నాయకుడు చేయలేదని, ఇప్పుడుండే నాయకులు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారన్నారు. 2024లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, నెల్లూరు సిటీలో పెండింగ్‌లో ఉన్న పనులన్నింటిని పూర్తి చేస్తామని ప్రజలకి నారాయణ హామీ ఇచ్చారు. ఎమ్మెల్నేల్ని మారుస్తున్నారని, ఇప్పటికే ఎంతో మందిని మార్చారని, ఆ పార్టీలో పరిస్థితి ఏమిటో ప్రజలకే అర్ధమవుతుందని ప్రభుత్వం తీరుపై సెటైర్లు వేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాలమధు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, 6వ డివిజన్ అధ్యక్షులు కొండ ప్రవీణ్ శంకర్, డివిజన్ ఇన్‌చార్జ్ అన్నపూర్ణ, సెక్రటరీ సాయి, 7వ డివిజన్ అధ్యక్షులు దాసరి వేణుగోపాల్ నాయుడు, జనరల్ సెక్రటరీ ప్రభాకర్‌రెడ్డి,కేసీ నాయుడు, 8వ డివిజన్ యూనిట్ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసులు నాయుడు, శేఖర్, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## నన్ను ఎమ్మెల్యేగా గెలిపించండి



**నెల్లూరు, డిసెంబర్ 26, ప్రభాతవార్త- వైద్యం** తెలుగుదేశం పార్టీ నుండి నేను మరలా రూరల్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నానని, సైకిల్‌పై వేసి నన్ను మరో సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఒక్కరే ఒంటరిగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. దారిన వెళ్తున్న ప్రతి ఒక్కరిని పలకరిస్తూ వాళ్ల క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలని టీడీపీ అధికారంలోకి రావాలని ఆయన ప్రజలకు తెలియజేశారు. దాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. టీడీపీ, జనసేన కూటమి గెలిస్తేనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి పథంలోకి నడుస్తుందని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలియజేశారు.

## ఉప ముఖ్యమంత్రిని అభినందిస్తున్న కోవూరు ఎమ్మెల్యే



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలో పాల్గొనేందుకు విచ్చేసిన ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి రా జన్న దొరను మంగళవారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. అదేవిధంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని కూడా కలిసి ప్రత్యేకంగా అభినం దించారు.

## యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకే ఆడుదాం ఆంధ్ర



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** గ్రామీణ స్థాయిలో యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడలకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంగళవారం ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎప్పుడూ కూడా ఇటువంటి క్రీడా సంబరాలు రాష్ట్రంలో జరిగిన దాఖలాలు లేవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విశేష ప్రతిభ కలిగిన క్రీడాకారులు మరుగున పడిపోతూన్నరని, వారిని ప్రోత్సహించేందుకే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ఈ పోటీలను నిర్వహించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని క్రీడాకారులు తమ ప్రతిభను వెలికి తీసి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేవలం విద్యార్థులు చదువుకే పరిమితం కాకుండా మానసిక ఉల్లాసాన్ని కలిగించే క్రీడల పట్ల కూడా దృష్టి పెట్టాలని ఉద్దేశంతో ఈ పోటీలను ప్రారంభించారన్నారు. ఇటువంటి పోటీల వలన విద్యార్థుల్లో పోటీతత్వం, క్రీడాస్ఫూర్తి పెరుగుతుందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, మండల ప్రత్యేకాధికారి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సుధాకర్‌లు ఎంపీడీవో శ్రీహరి పలు సూచనలు చేశారు. అనంతరం వాలీబాల్, కబడ్డీ, చెడుగుడు , షటిల్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు మధుసూదన్‌రావు, డెలీలా, పీఈటీలు సాయి, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు రహీమ్, వై. చెంచులక్ష్మమ్మ ఉన్నారు.

## అంగన్‌వాడీ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి



**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** అంగన్‌వాడీ టీచర్ల,హెల్పర్ల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయం ఎదురుగా డిమాండ్ల సాధనలో భాగంగా అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది. ఈ దీక్షా శిబిరంలో ఎపి రైతు సంఘం నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గా బాబులు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. కనీసం వేతనం 26 వేల రూపాయిలు ఇవ్వాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. ఎన్నికల సమయంలో తెలంగాణా కంటే అదనంగా వేతనాలు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం మాట ఇచ్చిందన్నారు. అధికారం చేపట్టి నాలుగున్నరేళ్లు అయినా హామీలు గాలికొదిలేశారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి వుండాలని డిమాండ్ చేశారు. ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరికలు చేశారు.

## అందుబాటులో ఉండే నేతనే గెలిపించండి



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త** ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నేతలనే ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని సిటీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ ప్రజలకు సూచించారు. నెల్లూరు నగరంలోని 48వ డివిజన్‌లోని విఘ్నేశ్వరపురం, కోటమిట్ట, ఆనం వెంకటరెడ్డి నగర్, తదితర ప్రాంతాల్లో నగర ఎమ్మెల్యే డాక్టర్ పి.అనిల్‌కుమార్ అధికారులతో కలిసి పర్యటించి, స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని వెంటనే సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధనవంతులు ఎన్నికలప్పుడు వస్తుంటారని, ఎన్నికలు పూర్తి కాగానే వెళ్లిపోతారని ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండరని, ప్రజలకు అందుబాటులో ఉండేవాళ్ళను ఎన్నుకోవాలని టీడీపీ నేతలే ప్రజలకు సూచిస్తున్నారన్నారు. బలిజలను వైసీపీ ప్రభుత్వం మోసం చేసిందని నారాయణ మాట్లాడారని, కాని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాపు నేస్తం ద్వారా అనేక మందికి లబ్ది చేకూరుస్తున్నారని అన్నారు. నారాయణ సంస్థల్లో ఈ నాలుగున్నరేళ్ళ కాలంలో ఉచితంగా విద్య, వైద్యం అందించారా అని ప్రశ్నిస్తున్నానన్నారు.మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు, 48వ డివిజన్ ఇన్‌ఛార్జ్ షేక్ సిద్దిక్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి రైతుకు వైఎస్ఆర్ జలకళ అందించండి : ఎమ్మెల్యే

**ఆత్మకూరు,డిసెంబర్26,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకరవ్గంలో అర్హత కలిగిన ప్రతి రైతుకు వైఎస్ఆర్ జలకళ ద్వారా బోర్లు ఏర్పాటు చేసి వారిక ఇసాగునీటిని అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరులోని మేకపాటి క్యాంప్ కార్యాలయంలో ఆత్మకూరు నియోజకరవ్గంలో వైసిపి జలకళ పథకానికి సంబంధించి ఎస్ఆర్ఇజిఎస్ అధికారులతో సమీక్షా సమాశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నియోజకవర్గంలో వైఎస్ఆర్ జలకళకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి సన్నచిన్న కారు రైతులకు 2.5ఎకరాల భూమి కలిగిన రైతులకు బోరు ఏర్పాటు చేసి వారికి సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఏర్పాటుచేసిన ఈపథకం అందరూ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా 2559 మంది దరఖాస్తు చేసుకున్నారని అధికారుల నివేదికల అనంతరం 914మందికి బోర్లు మంజూరు చేసి ఇప్పటివరకు 865మందికి బోర్లు వేయడం జరిగిందని, ఇందుకోసం 8,691కోట్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. మిగిలిన వారికి త్వరితగతిన సర్వే నివేదికలు పూర్తిచేసి బోరుల వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా రైతులు ఎవరైనా జలకళ బోర్ల కోసం దరఖాస్తుసపైఊ చేసుకుంటే వారికి మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలేమైఆ ఉంటే తన దృష్టికి తెస్తే కలెక్టర్ కు తెలిపి మంజూరు చేయిస్తామన్నారు. ఆత్మకూరు నియోజకరవ్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో వైఎస్ఆర్ జలకళ బోర్ల ఏర్పాటును వేగవంతం చేయాలని సూచించారు. అవసరమైతే స్థానిక ప్రజా ప్రతినిధులు ,నాయకులు సహాయ సహకారాలు అందిస్తారని, రైతులకు వైఎస్ఆర్ జలకళ ద్వారా బోర్లను ఏర్పాటును త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

## బ్లూమూన్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన కావ్య కృష్ణారెడ్డి

**కావలి, డిసెంబరు 26 ప్రభాతవార్త** కావలి పట్టణం ముసునూరు జాతీయ రహదారిపై నూతనంగా నిర్మించిన బ్లూమూన్ రెస్టారెంట్‌ను కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మంగళవారం ప్రారంభించారు. నిర్వాహకులు కొండూరు ప్రసాద్‌రెడ్డి దంపతులను ఆయన ఆశీర్వదించారు. రెస్టారెంట్‌ను ఆయన పరిశీలించి అద్భుతంగా వుందని కితాబు ఇచ్చారు. వ్యాపారం దినదినాభివృద్ది చెందాలని కోరారు. కావ్య కృష్ణారెడ్డికి అపూర్వ స్వాగతం పలికి దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత న్యాయవాది శ్రీధర్‌రెడ్డి, మెట్టుకూరి అమరజీవిరెడ్డి, టిడిపి నేత, ప్రముఖ రియల్టర్ తటవర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మోటార్లకు మీటర్లు.. రైతులకు ఉరితాళ్లే



**కోవూరు, డిసెంబరు 26 ప్రభాతవార్త :** రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు బిగించడంపై నిరసిస్తూ కోవూరు మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ట్రాన్స్‌కో ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరుసార్లు గెలిచామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప అభివృద్ధి పనుల్లో చేతకాని దద్దమ్మ అని విమర్శించారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో రైతులు పూర్తిగా ఇబ్బందులు పడ్డారన్నారు. ఎఫ్‌డీఆర్ నిధులు కోట్లాది రూపాయలు ఈ నాయకులు దిగమింగారే తప్ప కాలువ పనులు ఎక్కడా కూడా ఆశించిన మేర చేసిన దాఖలాలు లేవన్నారు. అసలు రైతుల మోటార్లకు మీటర్లు ఎందుకు పెడుతున్నారో అనే విషయాన్న రైతులకు ఎప్పుడైనా అవగాహన కల్పించారా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప రైతుల సంక్షేమాన్ని చేపట్టిన దాఖలాలు లేవన్నారు. అసలు మోటార్లకు మీటర్లు పెడితే ఏయే లాభాలు ఉంటాయో కనీసం ట్రాన్స్‌కో అధికారులు అయినా చెప్పాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రసన్నకుమార్‌రెడ్డిని ఈ ప్రజలే తరిమికొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రైతుల కంట కన్నీరు దేశానికి క్షేమం కాదని ఆ విషయం ప్రభుత్వం ఇప్పటికైనా తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నేతలు అశోక్‌రెడ్డి, మల్లారెడ్డి, నాటకరాణి వెంకట్, శ్యామ్ సుందర్‌రెడ్డి, వై. నాగరాజు, జహంగీర్, చెంచుకిషోర్, హరిబాబు, వెంకటరమణమ్మ, సీహెచ్ పెంచలయ్య, అమరేంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, షేక్ సాధిక్, తదితరులు ఉన్నారు.

## 21వ డివిజన్ అభివృద్ధికి రూ.1.20 కోట్లు నిధులు మంజూరు



**నెల్లూరు సిటీ, డిసెంబర్ 26, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 21వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో మంగళవారం కార్పొరేటర్ మొయిల్లా గౌరీ, జేసీఎస్ కన్వీనర్ మొయిల్లా సురేష్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ఏరాష్ట్రంలోను అమలు కావడం లేదని, ఆ ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలన్ని ప్రజలకు సకాలంలో చేరాలన్న సంకల్పంతో వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ముఖ్యమంత్రి ప్రజారంజక పరిపాలన అందిస్తున్నారని తెలిపారు. గతంలో అవ్వాతాతలకు ఇచ్చే పెన్షన్ తీసుకోవాలంటే రోజుల తరబడి సమయం పట్టేదని, ప్రస్తుతం తెల్లవారకముందే వాలంటీర్లు ఇంటికి వచ్చి గుడ్ మార్నింగ్ చెప్పి అవ్వతాతలకు నేరుగా పింఛన్ అందజేస్తున్నారన్న విషయాన్ని ప్రజలందరూ గమణించాలని సూచించారు. ఎనిమిది నెలల కాలంలో 21వ డివిజన్ అభివృద్ధి పనులకు రూ.1.80 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా ఈ డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూ.1.20 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నాని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. అదే విధంగా ఇంకా అభివృద్ధి అవసరాలను దృష్టిలో ఉంచుకుని డివిజన్లకు రూ.20 నుంచి రూ.30లక్షల వరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, జిల్లా కార్యదర్శి షేక్ రియాజ్, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రల కల్పించాలి



**నెల్లూరు అర్బన్,డిసెంబర్26,ప్రభాతవార్త** సమగ్ర శిక్షణలో పనిచేసే ఉద్యోగుల సమ్మె 7వ రోజు జిల్లా కలెక్టరేట్ నెల్లూరు దగ్గర కొనసాగింది.పాదయాత్రలో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తానని నాడు ప్రతిపక్ష నేతగా ఇచ్చిన హామీని వెంటనే ఆమలు చేయాలని,సమగ్ర శిక్షణలో పనిచేసే కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ డిమాండ్ చేయడం జరిగింది.అందులో భాగంగా ఈ రోజు మహిళా ఉద్యోగులు,పురుష ఉద్యోగులు జోలెతో,బొచ్చతో బిక్షాటన చేయడం జరిగింది.అలాగే అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన కూడా తెలియజేశారు.డప్పులతో,పాటలతో కోలాహలంగా ప్రభుత్వానికి నిరసన తెలియజేశారు.నాలుగున్నర సంవత్సరం గడిచిన విద్యాశాఖల్లో పనిచేసే సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకుండా ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.క్షేత్రస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు విద్యా కార్యక్రమాలు చేయడంతో మేమందరం కీలక పాత్ర వహిస్తామని చెప్పారు.విద్యాశాఖ అభివృద్ధి చెందిందని చెప్పుకునే ప్రభుత్వం విద్యాశాఖలో పనిచేసే ఉద్యోగులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు.ఎన్నిరోజులైనా మా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి నాయకులు తెలియజేశారు.మా న్యాయమైన సమస్యను పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో మేమందరం ఏకమై ప్రభుత్వాన్ని దించే దానికి కూడా వెనుకాడబోమని హెచ్చరించారు.ఈ సమగ్ర శిక్షఉద్యోగుల సమ్మెకు మద్దతుగా బహుజన ఉపాధ్యాయ సంఘం,ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ సంఘం వారు సంఘీభావం,మద్దతు ప్రకటించారు.మీరందరూ మీ డిమాండ్లు సాధించేవరకు మీ పోరాటంలో భాగస్వామ్యం అవుతామని,అవసరమైతే మేము కూడా మీకోసం పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొంటామని ఉపాధ్యాయ సంఘాలు తెలియజేయడం జరిగింది.

## కోలహలంగా ప్రారంభం అయిన ఆడుదాం ఆంధ్రా



**సంగం డిసెంబర్ 26 ప్రభాతవార్త** సంగం మండలంలో మంగళవారం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కోలహలంగా ప్రారంభం అయింది.కొరిమెర్ల గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ మహేశ్వరుడు,తహసిల్దారు నాగరాజు,వైసిపినాయకులు కంతాబత్తిన రఘనాదరెడ్డి క్రీడలను ప్రారంభించారు. అలాగే తరుణవాయి గ్రామంలో వైసిపి నాయకులు మాజీ జడ్పిటిసి తుంగా ఇందూదర్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు.ఆయన స్వయంగా క్రికెట్ బ్యాట్ పట్టి క్రీడలను ప్రారంభించారు. అలాగే అన్నారెడ్డిపాళెం హైస్కూల్‌లో ఎంపిడిఒ క్రీడలను ప్రారంభించారు. క్రీడామైదానాలన్ని క్రీడాకారులతో కోలహలంగా కనిపించాయి.